


## భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**బొంరాస్‌పేట్, జులై4, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దుద్యాల మండల తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న పెండింగ్ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. పెండిం గ్‌కు గల కారణాలను రెవెన్యూ సిబ్బందిని అడిగి వివరాలు తెలుకుని వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న 160 దరఖాస్తులను పరిశీలించి అందులో 30 దరఖాస్తులను వెంటనే పరిష్కరించడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం భూ సమస్యలపై ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి భూ సమస్యలపై వచ్చిన దంఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్ధార్ దానయ్య, ఆర్ఐ రవీంద్రచారి, ధరణి నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా డిప్యూటీ కలెక్టర్ సైదులు

**శామీర్‌పేట, జూలై 4, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఇండస్ట్రీస్ సైదులు నియమితులై బాధ్యతలు స్వీకరించారు. గురువారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో మండల స్పెషల్ ఆఫీసర్‌గా సైదులు బాధ్యతలు స్వీకరించారు. ఎంపిపి, జడ్పీటిసి, వైస్‌ఎంపిపి, ఎంపిటిసిల ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావటంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల నియామకం చేపట్టింది. దీంతో ఆయన శామీర్‌పేట మండల స్పెషల్ ఆఫీసర్‌గా సైదు లు బాధ్యతలు చేపట్టా రు. ఎంపిడిఓ మమతాబాయి, సూపరిండెంట్ సంపత్, అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.



సైదులు నియమితులై బాధ్యతలు చేపట్టిన దృశ్యం



సమావేశంలో బాలకార్మికల వ్యవస్థ నిర్మూలనపై పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ రాజిరెడ్డి, పాల్గొన్న సభ్యులు, తదితరులు

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పకడ్బందీ చర్యలు

### మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 4, ప్రభాతవార్త**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పకడ్భంధీగ చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్-10సమన్వయ సమావేశం జరిగింది. పిల్లల భద్రత, వారికి భరోసా గురించి వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బాలబాలికలు ఎక్కడ పనిచేసినా, వెట్టి చాకిరి, పిల్లల అక్రమ రవాణా, బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వెంటనే 1098కు కాల్ చేయవచ్చున్నారు. ఈ నెంబర్ 24గంటలు పనిచేస్తుందన్నారు. అత్యవసర ఉచిత సహాయ టోల్ ఫ్రీనెంబరు 1098 ఆపదలో ఉంటే బాలబాలికల రక్షణ, సంరక్షణ కొరకు పనిచేస్తుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగ వీధి బాలలు, అనాథలు, నిరాశ్రయులైన బాలలను దర్పన్ పోర్టల్‌లో వాళ్ల సంబంధిత వివరాలను నమోదు చేసి గుర్తించి వారి తల్లిదండ్రుల దగ్గరకు చేర్చటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారితో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రాజిరెడ్డి, కమిటీ సభ్యులు అర్చన, నాగజయశ్రీ, బిఎన్ రాంమెహన్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి, ఎహెచ్‌టియు సుభాష్‌చంద్రబోస్, జిఎల్‌డిఓ హేమలయ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లైబ్రరీ ఆఫీసర్ యాదయ్య, బాలరక్షక్ భవన్ కోఆర్డినేటర్ నాగమణి, సైబరా బాద్ ఎహెచ్‌టియు .జాన్స్ బాబు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి డాక్టర్ ఇంతియాజ్ రహీం, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ కీర్తి, బచపన్ బచావో ఆంథోళన్ వెంకటేశ్వర్లు, మాదవిపాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల కృషితోనే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి : ఎమ్మెల్యే మల్లారెడ్డి



మండల పరిషత్‌లో ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసి, కోఆప్షన్ సభ్యులను సన్మానించి అనంతరం సన్మానం పొందిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, జూలై 4, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సహకారం కృషితోనే జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ది చేశామని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎంపిపి డి.ఎల్లుబాయి బాబు అధ్యక్షతన జరిగింది. పలు అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు పలు అంశాలపై చర్చించటం జరిగింది. ఐదేళ్లలో చేపట్టిన పలు అభివృద్ది పనులపై, సమస్యల పరిష్కారంపై అధికారుల సహకారంపై పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి డి.ఎల్లుబాయి బాబును, జడ్పీటిసి ఎం.అనితలాలయ్యను, వైస్‌ఎంపిపి సుజాతను, ఎంపిటిసిలను, కోఆప్షన్‌సభ్యున్ని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఐదేళ్ల పాటు అభివృద్దికి నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగ ఎంపిపి, జడ్పీటిసిలను ఎమ్మెల్యే మల్లారెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసిలు పాల్గొని సన్మానించి వారు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్యలు ఐదేళ్లలో అభివృద్దిలో పోటీ పడి పనిచేశారని అభినందించారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మండలంలోని ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు సమన్వయంతో ఉండి గ్రామాల అభివృద్దికి కృషి చేశారన్నారు. గ్రామాల అభివృద్దికి కూడ సమానంగ నిధులు తాను కూడ కేటాయించటం జరిగిందని మల్లారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలోనే మేడ్చల్ జిల్లాను నెంబ ర్‌వన్‌గా చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిడిఓ మమతాబాయి సభ్యులు, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభూమిలో కరెంట్ పనులు ఆపాలని వినతి

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** వివాదాస్పద పట్టాభూమిలో జరుగుతున్న విద్యుత్ స్తంభాల పనులను నిలిపి వేయాలని పట్టాదారుడు బండారి మహేశ్‌గౌడ్ కోరారు. ఈమేరకు ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ సతీష్‌కుమార్‌ను కలిసి వినతిపత్ర ం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పదమటిసాయిగూడెంలో సర్వేనంబరు 18 లోని మొత్తం 15-22 ఎకరాల భూమి ఉండగా ఇద్దరు భాగాల పట్టాదారులకు సమానంగా భూమి ఔటర్‌రింగ్‌రోడ్డులో సేకరించారని తెలిపారు. ఇద్దరి మధ్య భూమి ఓఆర్‌ఆర్‌లో పోవడంతో మిగిలిన భూమిపై పాస్‌బుక్‌ల పంచాయతీ నెలకొందని ఈవిషయమై అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. భూమి విషయంలో అధికారులు ఎలాంటి క్లీయరెన్స్ ఇవ్వకుండా విద్యుత్ కాంట్రాక్టర్ స్తంభాలు వేసే పనులు చేస్తున్నారని దీనిపై ఏఈని సంప్రదించగా భూమి సమస్య ఉన్నందున కొన్ని రోజులు పనులు ఆపాల్సి ఉందన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి



శంకుస్థాపన చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

**మాడ్గుల, జూలై 4, ప్రభాతవార** కల్వకుర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పరిశ్రలు తీసుకొచి ఈప్రాత అభివృద్ధికి కృషి చేస్తాననినాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. గురువారం మండలంలోని అప్పారెడ్డిపల్లిలో బిసి(కురుమ)కమ్యూనిటీ హాల్, అండర్ డ్రైనేజ్ పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం పరిశ్రమలు తీసుకురావడం కోసంశక్తి వంచన లేకుండా పని చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాడ్గుల అల్లుడు కావడంతో అభివృద్దిపై ప్రత్యేక దృష్టి సాదించారన్నారు. పరిశ్రమలు ఏర్పడుతే యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. నియోజకవర్గంలో రెండు జాతీయ రహదారులు, రైల్వేలైన్ ఏర్పటుకు కృషి చేస్తున్నాట్లు తెలిపారు. అనంతరం మాడ్గుల జడ్పిటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి పదవి విరమణ గురించి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు విరమణ అంటు ఏమి లేదు అన్నారు. మాజీ ప్రజాప్రతినిధి అనేది శాశ్వతంగా ఉంటుందన్నారు. పదవి మాత్రమే పోయింది ప్రజసేవలో పదవులకు సంబందం లేకుండా పని చేయాలని సూచించారు.

**ప్రతి హామి నెరవేరుస్తాం : ఎమ్మెల్యే**

ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందు కృషి చేస్తానని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొత్త బ్రాహ్మణపల్లి, అప్పారెడ్డిపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్పిటీసీ ప్రభాకర్‌రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యాక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజలలో ఉండేవారికి విరమణ అంటు ఏమి ఉండదన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజలకు సేవలు అందిచేవారిని ప్రజలు గుండేలో పెట్టుకుంటారని అన్నారు. ప్రజలు తనకు ఇచ్చిన ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి నేరవేర్చేందుకు కృషి చేస్తాన్నారు. తొందరలోనే మహబుబ్‌నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టులపై అధికారుతో సమీక్ష నిర్వహించి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వార మాడ్గుల మండలంలోని నాగిళ్లకు అతితొందరలోనే నీరు వస్తుందన్నారు.

**ప్రాణం ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటా : జడ్పిటిసి**

ప్రాణం ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటానని మాడ్గుల జడ్పిటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పారెడ్డిపల్లిలో ఏర్పటు చేసిన పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మాడ్గుల మండల ప్రజలు హక్కున చేర్చకొని గెలిపించాని వారి కోసం ప్రాణం ఉన్నంత వరకు పనిచేస్తాన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ఠాకూరు బాలాజీ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, పిసిసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్, మదుసుధన్, యాట్ల నర్సింహ్మ, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మాజీ ఎంపీ టీసీ సభ్యులు నారమ్మ, నాయకులు సూదిని కొండ ల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగ్‌పాల్‌రె డ్డి, నాయ రణగౌడ్, సిర్సవాడ శ్రీనివాస్, జోజిరెడ్డి, కొప్పుల జగన్ గౌడ్, కొప్పుల శేకర్ గౌడ్, ఓంప్రకాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీశైలం, రాంరెడ్డి పాల్గొన్నారు.

# సమన్వయంతో అటవీ సంపదను కాపాడుకోవాలి

### జిల్లా ఇంచార్జీ కలెక్టర్ సుధీర్ కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో అటవీ సంపదను కాపాడుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులు, ఎంపిడివోలు, తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతూ...వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాలో ఈ సంవత్సరం 40లక్షల 48 వేల టార్గెట్ ప్రకారం మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ కూడా అటవీ భూములు అన్యాక్రాంతం కావడానికి అవకాశం ఇవ్వకూడదని, ఎక్కడైనా అన్యాక్రాంతం అవుతున్నట్లు దృష్టికి వస్తే తక్షణమే పోలిసు, రెవెన్యూ దృష్టికి తీసుకురావాలని కొత్తగా అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరించాలని, ఎఫ్‌ఆర్‌వోలు వారి పరిధిలో అటవీ భూముల సరిహద్దులను ఏర్పాటు చేయాలని, ఆటవీ భూముల పరిరక్షణలో అందరూ కలిసి పని చేయాలని తెలిపారు. వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్క బతకాలని, మొక్కలు నాటేందుకు సరైన స్థలాలను ఎంపిక చేయాలని, అన్ని ప్రభుత్వ సంస్థలు, రహదారులకు, ఇరువైపులా తప్పనిసరిగా మొక్కలు నాటాలని, ఏ కార్యాలయం రహదారి మొక్కలు నాటకుండా వదలకూడదని గుంతల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ,జిల్లా స్థాయి కార్యక్రమంతో పాటు నియోజకవర్గలలో మొక్కలు నాటేందుకు సంసిద్ధంగా ఉండాలని, సంబంధిత శాసన సభ్యులను మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించాలని ,జిల్లా అధికారులు వారికి నిర్ధేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడాన్ని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ... అటవీ సంపదను కాపాడేందుకు పోలిస్, రెవెన్యూ అధికారుల సహకారం అందించాలని అన్నారు. పిపిటి ద్వారా అటవీశాఖ చేసే పనులపై వివరిం చారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రవీందర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిఆర్‌డిఏ శ్రీనివాస్, డిపిఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల మధ్య గొడవ

### భర్త మృతి.. అనాధలైన పిల్లలు



అనాధలుగా మారిన చిన్నారులు

**కందుకూరు, జులై 4, ప్రభాతవార్త:** కలహల కాపురం చేయలేనని పుట్టింటికి వచ్చిన భార్య, మెట్టినింటికి తీసుకు వెల్లదామని వచ్చిన భర్త విగత జీవిగా మారిన ఘటన కందుకూరు పోలీస్టేషన్ పరిదిలో జరిగింది. పోలీసులు స్ధానికుల కథనం ప్రకారం వివరాలు ఈవిదంగా ఉన్నాయి. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామానికి చెందిన చుక్కమ్మ కూతురు స్వప్నను నల్లగొండ జిల్లా వట్టిపల్లికి చెందిన పరమేష్‌తో 12 సంవత్సరాలక్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. బార్యా భర్తల మధ్య తరచు గొడవలు జరిగేవని భర్త వేధింపులను భరించలేక స్వప్న మూడు సంత్సరాల క్రితం భర్తను వదిలి పుట్టి నింటికి వచ్చింది. భార్యను తమ గ్రామానికి తీసుకు వెల్లడానికి వచ్చిన పరమేష్ బుధవారం రాత్రి తాగిన మైకంలో భార్యతో గొడవకు దిగి దాడిచేయబోగా ప్రతిగటించబొయిన బార్య స్వప్న, అమె తల్లి చుక్కమ్మ కర్రతో ఎదురుదాడి చేయగా పరమేష్ తలకు భలంగా తగల డంతో పరమేష్ మరనించినట్లు తెలిపారు. ఈ సంఘటననుండి బయటపడడానికి అదేరాత్రి స్వప్న, చుక్కమ్మలు మృతదేహన్ని గ్రామం బయట పడేసి ఏమి తెలియనట్లు ఉండిపోగా ఉదయం పొలం పనులకోసం వెలుతున్న గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని విచారణ చేపట్టగా పరమేష్‌గా గుర్తిం చారు. పరమేష్ సోదరి బండారి బాలమణి పిర్యాదుమేరకు ఎస్ఐ శ్రవన్ కేసునమో దుచేసుకుని దర్యాప్తు చేపట్టి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని అసుపత్రికి తరలించారు. శవపంచనామా అనంతరం శవాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగిం చినట్లు తెలిపారు. తండ్రి మరణించడం తల్లి నిందితురాలుగా మారడంతో వారికి జన్మించిన ఇద్దరు చిన్నారులు అనాదలుగా మిగి లారని స్ధానికులు అవేదన వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులకు నిధులు
# శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు




ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఉమ్మడి మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు పలు అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో డబ్ల్యు అండ్ సీడబ్ల్యు 15 శాతం నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రానికి జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందు ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలో జడ్పీనిధులు రూ.7 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, మండల నిధులతో చేపట్టనున్న మంచి నీటి పైపులైన్ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అంతకుముందు చౌదరిగూడ, వెంకటాపూర్, ఘణాపూర్ ఫకీర్‌టెక్యాలలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీ, మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపిటిసిలు గట్టగళ్ల రవి, పులకంటి భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, షేక్ జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ రూప్‌సింగ్‌నాయక్, వేముల మమత మహేశ్‌గౌడ్, పోతబత్తిని స్టీవెన్, మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపా ల్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ ఉపసర్పం చులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, చల్లా శోభారాణి, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, విబి.వెంకటనారాయణ, విమల, నానవత్ సురేశ్‌నాయక్, రహిముద్దిన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో రైతుబంధుపై రైతుల అభిప్రాయాలు సేకరిస్తున్న డీసీఓ రాజేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రాంరెడ్డి, డైరక్టర్లు

## రైతుబంధుపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని సహకార స ంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో జరిగిన ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో రైతుబంధు పథకంపై రైతుల అభిప్రాయాలను సూకరించారు. సొసైటీ చైర్మన్ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు సొసైటీ డైరక్టర్లు, రైతులు మాట్లాడుతూ రైతుబంధు వ్యవసాయం చేస్తున్న భూమికి వర్తింప జేయాలని కోరారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు ఋణమాఫీ, రైతుబంధు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రణాళిక రూపొందించడానికి రైతాంగం నుంచి అభిప్రాయాలు సేకరిస్తుందన్నారు. విస్తీర్ణంతో కాకుండా వరి, మొక్క జొన్న, వర్షాధార పంటలు సాగు చేసిన భూమికి రైతుబంధు అమలు చేయాలని రైతులు కోరినట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు ఋణమాఫీ, రైతుబంధుపై అవగాహన కలి ్పంచి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈసమావేశంలో సొసైటీ ఎండి. రాహుల్, వైస్‌చైర్మన్ బద్దం అనంతరెడ్డి, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, బీరెడ్డి స్రవంతి, జిల్లాల పోచిరెడ్డి, వడిత్య మహేందర్, ఇటిక్యాల రామకృష్ణారెడ్డి, గ్యార వెంకటేశ్, జడిగె రమేశ్, వొంగూరి లక్ష్మమ్మ, మేనేజర్ రత్న జయప్రకాష్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పు రాకుండా రిజిస్ట్రేషన్ చేయొద్దని ఆందోళన

### పెట్రోలు పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నం

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని పట్టాభూమి కోర్టు కేసులో ఉండగా రిజిస్ట్రేషన్ చేయవద్దని బాధితులు ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఘట్‌కేసర్ సర్వేనంబర్ 102/ఆ/అలోని భూమి బాలాజీనగర్‌కు చెందిన దయ్యాల లక్ష్మమ్మకు చెందినది కాగా ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుమారులు అంజయ్య, గణపతి, కూతుళ్లు బైరా కొమురమ్మ, బైరా బుచ్చమ్మలు కాగా తల్లి లక్ష్మమ్మ తన భూమిని చిన్న కుమారుడు గణపతి పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసుకుంటుండగా పెద్ద కుమారుడు అంజయ్య తన భార్య కూతుళ్లతో వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరు కుమారులకు సమానంగా తల్లి భూమి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా చిన్న కుమారుడు గణపతి తల్లిని బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని వాపోయారు. ఈభూమిపై హైకోర్టులో కేసు ఏఎస్303/2023 ఉందని కోర్టు ఏలాంటి తీర్పు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేయకూడదని తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేసినా రిజిస్ట్రేషన్ చేశారని అంజయ్య ఆందోళన వ్యక్తం చేస్తూ పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేయగా తహశీల్దార్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అడ్డుకొని సముదాయించారు. ఈవిషయమై తహశీల్దార్ రజినిని వివరణ కోరగా గిఫ్ట్‌డీడ్ చేయకుండా ఆపడానికి కోర్టు ఆదేశాలు ఉండాలన్నారు. అంజయ్య తన కుటుంబ పంచాయతీలతో తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కుటుంబీకులు చర్చించుకోవాలని తల్లి చేసే గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపలేమని తెలిపారు. కార్యాలయంలో తమ విధులకు ఆటంకం కల్గించి తన తల్లిపై దాడి చేసే యత్నం చేశారనే తహశీల్దార్ ఫిర్యాదు మేరకు అంజయ్యపై ఆత్మహత్యయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ సైదులు తెలిపారు.

## అభివృద్ధిలో మండల పాలకవర్గం కృషి అభినందనీయం



మండల పరిషత్ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** మండల పాలకవర్గం గ్రామాల అభివృద్ధికి అందించిన సేవలు అభినందనీయమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ పాలకవర్గం ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఎంపిపి 11 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులను సన్మానించి దుస్తులను బహుమతిగా అందజేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ఎంపిపి సుదర్శణ్‌రెడ్డితో పాటు వైఎస్ ఎంపిపి జంగమ్మ, ఎంపిటిసి సభ్యులు భాస్కర్‌రెడ్డి, రామారావు, శోభారాణి, వినోద, సరళ, రవి, కోఆప్షన్ ఇక్బాల్ లను సన్మానించారు. గడిచిన ఐదేళ్లలో ఘట్‌కేసర్ మండలాభివృద్ధికి చేసిన కార్యక్రమాలను ఆయన వివరించారు. నిధులు లేకున్నా సొంత డబ్బులతో గ్రామాల్లో సీసీ రోడ్లు వేశామని మల్లారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు విచ్చేసి ఎంపిపిని సత్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్ చైర్మన్ మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సంజీవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, అంజనేయులు, నర్సింగ్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రూ.1.23 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

**బొంరాస్‌పేట్, జులై4, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిషత్ కార్యలయంలో 86మంది లబ్ధిదా రులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, కొడంగల్ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి మహిళాలకు కొండంతఅండ అన్నారు. బొంరాస్‌పేట్ మండలం మహంతీపూర్ గ్రామానికి మం జూరైన 23కోట్ల రూపాయాలతో నూతన బ్రిడ్జి, బిటీ రోడ్డు పనులకు శంకుస్థాన కార్యక్ర మం నిర్వహించారు. కాంగ్రేస్‌పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి అన్నారు. జానకంపల్లి, మహంతీపూర్, బొం రాస్‌పేట్ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన కాంగ్రేస్‌పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరమర్శించి వారికి కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని అయన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీ ల్దార్ రవి, కాంగ్రేస్‌పార్టీ నాయకులు నర్సిములుగౌడ్, జయకృష్ణ, రాజేష్‌రెడ్డి, రాంరెడ్డి, భీమ్‌రెడ్డి, డాక్యనాయక్, ృష్ణయ్య, గోపాల్‌రెడ్డి, భీమ్‌రావు, బాలప్ప, చందు, మోహన్‌నాయక్, కాంగ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళాలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో అల్లూరి, వివేకానంద, దొడ్డి కొమురయ్య వర్ధంతి

**మేడ్చల్, జులై 4. ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జయంతి, స్వామి వివేకానంద వర్ధంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మనిషి మనుగడకు ఎంతో దోహదం చేసే చెట్లను పెంచేలాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రజితా వెంకటేష్, హంసరాణి కృష్ణగౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, మోహన్‌రెడ్డి, వెంకటేష్, నాగరాజు, కృష్ణ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటుతున్న కౌన్సిలర్లు, బిజెపి నాయకులు

## ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిన గురువు స్వామి వివేకానంద : డిప్యూటీ మేయర్


స్వామి వివేకానంద వర్థంతి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

**తార్నాక, జులై 4 ప్రభాతవార్త:** భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పి గురువు స్వామి వివేకానంద అని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద వర్థంతి సందర్భంగా తార్నాక డివిజన్ లాలాపేట్‌లోగల స్వామి వివేకానంద విగ్రహానికి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన ఉపన్యాసాలతో ప్రజలను జాగృతం చేసిన మహా మేధావి, యువతకు స్ఫూర్తిదాత వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లూరి ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలి


అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రాజేశ్వరరావు


అల్లూరి సీతారామారాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వర్మ


అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

**వివేకానందనగర్ కాలనీ, జులై 4, ప్రభాతవార్త :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్య సాహసాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ఉషా ముల్లపూడి హాస్పిటల్ కమాన్ దగ్గర ఉన్నటువంటి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సీతారామ రాజు, షేక్ షాజహాన్, ప్రీతంరెడ్డి, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రగతినగర్‌లో...**

**నిజాంపేట్, జులై 4, ప్రభాతవార్త :** సూర్యుడస్తమించని బ్రిటీష్ రాజ్యానికి చీకటిని పరిచయం చేసిన సూర్యవంశ యోధుడు, తన పాతికేళ్ల జీవితంతో నూరు తరాలకు ధైర్యాన్ని నూరిపోసిన భయమెరుగని తెలుగు వీరుడు, విప్లవ జ్యోతి, అడవితల్లి ఒడికి రారాజు, అల్లూరి సీతారామారాజు 127వ జయంతిని గురువారం ప్రగతినగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్టెక్స్ సంస్థల అధినేత వి.వి.వర్మ విచ్చేసి అల్లూరి సీతారామారాజు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి ఆశయాలను నెరవేర్చడానికి ప్రజాసేవలో మనందరం ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.ఎస్.రాజు, వేణుగోపాల్‌రాజు, కృష్ణంరాజు, గంటిసాయిరాజు, రామ కృష్ణమరాజు, గుణరంజన్‌సాయి, భాస్కర్‌రాజు, శ్రీనివాస రాజు, అల్లూరి లక్ష్మీపతిరాజు, బాల చెన్నారెడ్డి, ప్రసాద్‌రాజు, పృథ్వీవర్మ, దాసి నాగరాజు, పోలిశెట్టి శ్రీనివాసరావు, అబ్దుల్ నబి, దాట్ల సతీష్‌రాజు, సుమన్‌రావు, దాట్ల వెంక టపతిరాజు, చక్రధర్, పద్మప్రసాద్, ప్రొఫెసర్ రఘురా మరాజు, శివప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సీతారాజునగర్‌లో...**

**జీడిమెట్ల, జులై 4, ప్రభాతవార్త :** సుభాష్‌నగర్ డివిజన్ అల్లూరి సీతారాజునగర్‌లో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు కార్పొరేటరన హేమలత సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటరన హేమలత సురేష్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరి చేసిన కృషి, త్యాగాల ఫలితమే మన స్వతంత్ర్య భారతదేశం అని అన్నారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించాడని తెలిపారు. 20వ శతాబ్దం ప్రారంభంలో రంపా తిరుగుబాటుకు నాయకత్వం వహించడంలో ప్రసిద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, భిక్షపతి, గణేష్, సంతోష్, శ్రీకాంత్, మనోజ్‌వర్మ, సూరి బాబు, దుర్గారావు, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేయాలి

### -రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్


రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ తదితరులు

**చిక్కడపల్లి, జులై 4 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వాటిని ప్రజలు వినియోగించుకునే విధంగా చూసే బాధ్యత బిజెపి కార్యకర్తలు, నాయకులపైనే ఉందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నా సాయిచంద్ ఆధ్వర్యంలో డివిజన్‌లో డాక్టర్ లక్ష్మణ్ నివాసంలో ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు ఓ.శ్రీకాంత్, ఆకుల సురేందర్, కృష్ణప్రసాద్, శివకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు పార్టీ చేరువ చేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు.

## భాగ్యారావు కుటుంబానికి టివైజెఎఫ్ అండ

### -రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్‌రావు

**చిక్కడపల్లి, జులై 4 ప్రభాతవార్త:** పాత్రికేయుడు భాగ్యారావు కుటుంబానికి టివైజెఎఫ్ అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు అన్నారు. విద్యానగర్‌లో ఆయన నివాసంలో ఆయన మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా డాకూర్ గ్రామానికి చెందిన భాగ్యరావు కొంతకాలంగా పాత్రికేయుడిగా, టివైజెఎఫ్ సభ్యుడిగా ఉంటున్నారని, ఆయన మరణం యూనియన్‌ను తీరనిలోటని టివైజెఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి.ప్రభాకరావు సంతాపం తెలిపారు. విషయం తెలుసుకుని గురువారం భాగ్యారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఆ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తమ యూనియన్ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టివైజెఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చాపల సత్యం, నాయకులు నాగరాజు, శ్రీనివాస్, అర్జున్, టి. సంగమేశ్వర్, లోకేష్, రాజు, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు నిలిపి వేయాలని వినతి


ప్రైవేటు వెంచర్ వేస్తున్న డ్రైనేజి పనులు నిలిపి వేయాలని కోరుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**నార్సింగి, జులై 4 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని హుడాకాలనీలో ఓ ప్రైవేటు వెంచర్ చేస్తున్న డ్రైనేజి పనులు నిలిపి వేయాలని కోరుతూ ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావ్, ఆరిఫ్ మహ్మద్, లక్ష్మణ్ రావ్‌లు గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ దాసరి జాన్ శాంసన్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు వెంచర్ వారు నిర్మిస్తున్న డ్రైనేజి పనులతో హుడా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన సదరు పనులను వెంటనే నిలిపివేసి, ప్రజలను ఇబ్బందుల పాలు కాకుండా కాపాడాలని అధికారులను కోరామన్నారు. మా విన్నపంకు స్పందించి వెంటనే రీజినల్ డైరెక్టర్, మున్సిపల్ కమీషనర్లకు ఫోన్‌లు చేసి డ్రైనేజి పనులను ఆపాలని ఆదేశించారని వివరించారు. మా సమస్య పట్ల వేగంగా స్పందించిన అధికారులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలుపుతున్నామని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో అందె లక్ష్మణ్‌రావ్, కౌన్సిలర్ పద్మారావ్ తదితరులు ఉన్నారు.

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన పోల్కం శ్రీనివాస్


ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి బొకె అందచేస్తున్నసీనియర్ కాంగ్రెస్ నాయకులు పోల్కం శ్రీనివాస్

**బేగంబజార్, జూలై 3ప్రభాతవార్త:** మేరు కులస్థులకు రాజకీయ రంగంలో గుర్తించాలని కోరుతూ తెలంగాన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల వారసుడు,కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి పోల్కంశ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎంఎల్‌సి,చైర్మన్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని కోరారు. పార్టీలో సుమారు 30సంవత్సరాలుగా కొనసాగుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మేరుకులస్థులకు రాజకీపరంగా గుర్తింపు ఇవ్వాలని కోరారు. అందుకు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క హామిఇచ్చినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ,మురుగు నీటి సమస్యను పరిష్కరించాలి


వాటర్ వర్క్స్ కార్యాలయంలోని నోటీస్ బోర్డుకు వినతి పత్రం అంటించిన హనుమాన్‌నగర్ ఫేజ్ మూడు బస్తీ వాసులు

**చార్మినార్,జులై 4 ప్రభాతవార్త :** పాతబస్తీ హనుమాన్ నగర్ ఫేజ్ మూడు బస్తీలో డ్రైనేజీ,మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని బస్తీ వాసులు వాటర్ వర్క్స్ అధికారులను కోరుతున్నారు. డిఆర్‌డిఎల్‌లో ఉన్న వాటర్ వర్క్స్ కార్యాలయానికి బస్తీ వాసులు వినతి పత్రం అందజేయటానికి వెళ్లగా అధికారులు అందుబాటులో లేకపోవటంతో నోటీస్ బోర్డుకు అతికించారు. దాదాపు ఇరవై సంవత్సరాలు నుంచి ఛత్రినాక ప్రాంతాలు నుంచి వర్షం కురిసే సమయంలో వర్షం నీరుతో పాటు డ్రైనేజీ నిండి పోయి మురికి నీరు హనుమాన్ నగర్ ఫేజ్ మూడులో ప్రవహించటంతో నానా అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని బస్తీ వాసులు తెలిపారు. వర్షం పడే సమయంలో బస్తీలో మోకాలు లోతు వర్షం నీరు, మురికి నీరు పారుతుండటంతో డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు సోకేప్రమాదం ఉందని స్థానికులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హనుమాన్ నగర్ ఫేజ్ మూడులో డ్రైనేజీ, మురుగు నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు నర్సింగ్, హనుమంతు,అనిత,ప్రమోద్,చంద్రగిరి పాల్గొన్నారు.

## బోధన రుసుం బకాయిలు విడుదల చేయాలి

**చార్మినార్,జులై 4 ప్రభాతవార్త :** గత మూడు సంవత్సరాలకు సంబంధించిన బోధన రుసుం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహ్మద్ అహ్మద్ హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు. పాత బస్తీ షంషేర్‌గంజ్‌లో ఆయన మాట్లాడుతూ డిగ్రీకి సంబంధించిన 2020-21,2021-22,2022-23 విద్యా సంవత్సరాలకు రావలసిన బోధన రుసుం బకాయిలు విడుదల కానందున ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు సంవత్సరాలకు సంబంధించిన బోధన రుసుంను విడుదల చేయాలని అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహ్మద్ అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

## విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు

### తెలంగాణ అడ్వకేట్ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

**ముషీరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెల్ల దొరలను గడగడ లాడించిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై నున్న సీతారామరాజు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమానికి స్పూర్తి ప్రదాతగా, తెలుగువారి సాహసానికి ప్రతీకగా అల్లూరి సీతారామరాజు చరిత్రలో నిలిచిపోయారని, భావి తరాలకు ఆ మహనీయుని చరిత్రను తెలియచేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు.

## పరిశుభ్రతను పాటించని హోటళ్లపై దాడులు


బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని ఓ బేకరీ నిర్వాహకుడికి రూ.9.వేలు జరిమానా విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్.

**నార్సింగి, జులై 4 ప్రభాతవార్త :** పరిశుభ్రతను పాటించని హోటళ్లు, బేకరీలపై దాడులు నిర్వహిస్తున్నామని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు. మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర ఆదేశాల మేరకు అన్ని తినుబండారాల హోటళ్లపై దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గురువారం బండ్లగూడలోని ఓ బేకరీపై దాడి చేయగా అక్కడ ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారు చేస్తున్న తిను బండారాలు అమ్ముతున్నారని, అందుకే ఆ నిర్వాహకుడికి రూ.9.వేలు జరిమానా విధించామన్నారు. వర్షాకాలం సమయంలో అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు తింటే వాంతులు, విరోచనాలు, విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, హోటళ్లు, బేకరీలు, చాయ్ బండ్ల వారు పరిశుభ్రతకు పెద్దపీత వేయాలని, లేదంటే పెద్ద ఎత్తున జరిమానాలు విధిస్తామని ఇన్‌స్పెక్టర్ నరేష్ హెచ్చరించారు. ఈ దాడులలో శ్రీశైలం, శ్రీనివాస్, ముదాస్సిర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సైఫాబాద్, జులై 4 ప్రభాతవార్త:** బ్రిటిష్ వారి గుండెల్లో నిదురించిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధు డు, విప్లవ వీరుడు అల్లూరి సీతారా మరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువతరం అవినీతి, అక్రమాలపై ఉద్యమించాలని లోక్‌ద శ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పి.వెంక టరాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. నేడు దేశంలో ఎక్కడ చూసిన అవి నీతి, అక్రమాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని అన్నారు. గురువారం అల్లూరి 127వ జయంతి కార్యక్రమం పార్టీ కార్యాల యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, అక్ర మార్కుల గుండెల్లో యువత నిదురించాలని సూచించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే


వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో ప్రజా సమస్యలపై సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

**యూసుఫ్‌గూడ, జూలై 04, ప్రభాతవార్త** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తామెప్పుడు అన్ని వేళల అందుబాటులో ఉంటామని ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. గురువారం వివేకానందనగర్ కాలనీ వార్డు కార్యాలయంలో జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల కాలనీల నుండి సంక్షేమ సంఘాలు స్థానిక ప్రజలు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని చెరువులలో గుర్రపు డెక్క ఎక్కువగా ఉండటం వలన రోజురోజుకు దోమల సమస్య ఎక్కువవుతుందని పిచికారి చే యాలని అధికారులను అదేశించారు. అదేవిధంగా రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బం దులు పడకుండా డ్రైనేజీ, రోడ్లు పనులు త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు. సమస్యలు ఎన్ని ఉన్న వాటికి కావాలసిన నిధుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వాటి పరిష్కారానికి కావలసిన నిధులను జిల్లా మంత్రులతో కలిసి తీసుకువస్తామని అలసత్వం వహించ కుండా పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో డి.సి రమేష్, నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లితిరుపతి, కోఆర్డినేటర్ వీరారెడ్డి, పార్వతమ్మ, ముత్యాల దుర్గతో పాటు వివిధ కాలనీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## 'వికసిత్ భారత్-హిందూ రాష్ట్రం' అంశంపై సదస్సు


పాలస్తీనా సంఘీభావ కవిత్వం పుస్తకాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జులై 4 ప్రభాతవార్త:** విప్లవ రచయితల సంఘం(విరసం) ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం 'వికసిత్ భారత్-హిందూ రాష్ట్రం' అంశంపై సదస్సు యువకవులు, రచయిత్రులు రచించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా అరుతార సాహిత్య, సాంస్కృతిక పత్రికలో సీరియల్‌గా వచ్చిన ముక్తవరం పార్థసారథి సాహిత్య వ్యాసం 'బాల్జాక్ జీవితం-సాహిత్యం' ఒక పరిచయం పుస్తకాన్ని బల్రా జగదీశ్వర్‌రావు, కలలుచిగురిస్తాయి, పాలస్తీనా సంఘీభావ కవిత్వం పుస్తకాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. అదే విధంగా మాటలే దేశద్రోహమైతే పుస్తకాన్ని ఎన్.వేణుగోపాల్, 'రాత్‌డలేగి' ఉర్దు కవిత్వాన్ని సిఎస్‌ఆర్.ప్రసాద్ ఆవిష్కరించారు. ఇదే సభలో అరుణతారప్రత్యేక కథల సంచిక 'కథల బండి' రూపా రుక్మిణి, రచయిత్రి కళావతి రచించిన 'సమాయత్త సమయం' కవిత్వాన్ని ప్రముఖ సాహితీవేత్త కె.శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నందినీ సిధారెడ్డి మాట్లాడుతూ పాలస్తీనాలో జరుగుతున్న మానవ హననానికి అక్కడ ప్రజల కన్నీళ్లకు బాధలకు, గాథలకు తెలుగు యువ కవులు అక్షరరూపం ఇచ్చారని అన్నారు. అంతకుముందు ఉదయం సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద పతాకావిష్కరణ అనంతరం అరసవిల్లి కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు. రాంకీ అధ్యక్షతన వికసిత్ భారత్-హిందూ రాష్ట్రం అంశంపై వరలక్ష్మి, రాము అధ్యక్షతన జరిగిన 'హిందుత్వ కార్పొరేట్ కగార్ యుద్ధం' అంవంపై పాణి, శివరాత్రి సుధాకర్ అధ్యక్షతన జరిగిన 'ఫాసిస్టు వ్యతిరేక భవిష్యత్ రాజకీయ సాంస్కృతిక పోరాటాలు' అంశంపై రివేరా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన విరసం నాట్య ప్రదర్శన, ప్రజానాట్యమండలి,అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## ఈదమ్మ, పోచమ్మ బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు

### -ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో సమావేశం



**అత్తాపూర్ జులై 4, ప్రభాతవార్త :** అత్తాపూర్ డివిజన్ హైదరగూడ చారిత్రక శ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ దేవాలయం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురువారం ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మంద్ర నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈనెల 28 ఆదివారం అశేష జనవామిని మధ్య కనుల పండుగగా వస్తాం నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. ఉదయం 7 గంటలకు ఘటాల ఊరేగింపుతో మొదలయ్యే బోనాల ఉత్సవాలు రాత్రి అమ్మవారి అఖండ హారతితో ముగుస్తుందని ప్రణవభక్త సమాజం అధ్యక్షుడు మొంద్ర నరసింహ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రణవభక్త సమాజం బాధ్యులు బర్ల మల్లారెడ్డి,పుస్తకాల అశోక్,కొండమీద హరినాథ్, పుర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,నార గూడెం మల్లారెడ్డి,మాంద్ర కొమురయ్య, పెంటారెడ్డి, సాబాద విజయ్,వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సులిగ మహేందర్,ఉపాధ్యక్షుడు క్యాడం శివ కుమార్,సామాజిక కార్యకర్తలు,మధుసూధన,సహదేవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నెట్, నీట్ పరీక్షల స్కామ్‌లపై న్యాయ విచారణ జరపాలి



బషీర్‌బాగ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**సైఫాబాద్, జులై 4 ప్రభాతవార్త:** నెట్‌ను రద్దు చేయాలని, నెట్, నీట్ పరీక్షల స్కామ్‌లపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఏఐడిఎస్‌ఓకి చెందిన అనేక మంది విద్యార్థులు గురువారం బషీర్‌బాగ్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐడిఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్‌రాజ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నితీష్ మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి చదవి, నిజాయితీగా పరీక్షలు రాస్తే అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు. తక్షణమే పరీక్షలను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయం చేసేంతవరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగరాజు, ప్రతిభ, శశాంక్, అభిషేక్, ప్రణవసిద్ధార్థ, విసి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది


దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు

**సైఫాబాద్, జులై 4 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య వర్థంతి కార్యక్రమం గురువారం నిజాం కళాశాల ప్రాంగణంలో జరిగింది. నిజాం కళాశాలలో బిసి సేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.భీమా కొమరయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా.జి.ఉపేందర్‌రెడ్డి, బిసి సేల్ కో-ఆర్డినేటర్ డా.సి.హెచ్.వేంకటేశ్వర్లు, దీకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్‌డ్రైవ్ పేరుతో ఆటోడ్రైవర్లపై వేదింపులు తక్షణమే ఆపాలి

**చిక్కడపల్లి, జులై 4 ప్రభాతవార్త:** ఫ్రీ బస్సుల స్కీం వల్ల నష్టపోయి ఇబ్బందుల్లో ఉన్న ఆటోడ్రైవర్లపై స్పెషల్‌డ్రైవ్ పేరుతో వేదింపులు తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి బాగ్‌లింగంపల్లి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర సహాయ కార్యదర్శి డిఎల్.మోహన్, నగరనాయకులు కె.రమేష్, ఆటో యూనియన్ నాయకులు బి.మల్లేష్, కిరణ్, మెహన్దత్, ఆంజనేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


మల్లంపేట్ నుండి జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల దారి మధ్యలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు


మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న గోశాలలో గోవులకు జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రాజుయాదవ్,అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రంజన శ్రీవాస్తవ మృతి తీరని లోటు

**బేగంబజార్,జూలై 3ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గజిటెడ్‌ఆఫీసర్స్ కేంద్రసంఘం పూర్వ మహిళా విభాగం చైర్‌పర్సన్ రంజన శ్రీవాస్తవ మృతి తీరని లోటని టిఎన్‌జి ఓ కేంద్ర సంఘం పూర్వ అధ్యక్షులు కె.స్వామిగౌడ్,సుధాకర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీలు పేర్కొన్నారు. ఆమె మరణవార్తను తెలుసుకుని ఆమె నివాసానికి చేరుకుని పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. పూర్వ అధ్యక్షులు దేవిప్రసాద్,సహాఅధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు,ప్రచార కార్యదర్శి శైలజ, హైదరాబాద్ కోశాధికారి జె.బాల్‌రాజ్,సెంట్రల్‌అసోసియేషన్‌అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి.కృష్ణాయాదవ్, హైదరాబాద్ సిటి అధ్యక్షులు శ్రీకాంత్,హరికృష్ణ తదితరులు ఆమె పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆమె చేసినత్యాగాలను,సేవలను గుర్తు తెచ్చుకుని శ్లాఘించారు. ఆమె మరణం తీరనిలోటన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ


సూరారం కాలనీ రాజీవ్ గృహకల్పలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సురేష్‌రెడ్డి

**జీడిమెట్ల, జులై 4, ప్రభాతవార**

సూరారం కాలనీ రాజీవ్ గృహకల్పలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సురేష్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే చికిత్సకు వెళ్ళిన వారికి అన్ని సౌకర్యాలు అందిస్తున్నారా, టాబ్లెట్‌లు, వైద్య పరీక్షలు సరిగా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు చేస్తున్న కృషి సేవ చాలా గొప్పది, దేవుని తర్వాత నమ్మేది ఒక డాక్టర్‌ను మాత్రమేనని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో బస్తీ దవఖానలను కూడా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజి, రాజీవ్ గృహకల్ప అధ్యక్షులు శివాజీ, వెంకట్‌రెడ్డి, కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జిలతో గురుకుల ఉపాధ్యాయుల నిరసన

**సైదాబాద్, జులై 4 ప్రభాతవార్త:** గురుకులాల్లో కామన్ టైం టేబుల్ పేరిట ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ నెం.16ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లోని ఉపాధ్యాయులు గురువారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అయిదు సొసైటీలు టిఆర్ఇఐఎస్, టిఎస్‌డబ్లుఆర్ఇఐఎస్, టిటిడ బ్లుఆర్ఇఐఎస్, ఎంజెపిటిబిసిడబ్లుఆర్ఇఐఎస్, టిఎంఆర్ఇఐఎస్‌ల ఆధ్వర్యంలో వెయ్యికి పైగా గురుకులాలు నడుస్తున్నాయి. వీటిలో దాదాపు 30 వేలకు పైగానే ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. . మైనార్టీ, సాంఘీక, గిరిజన సంక్షేమ గురుకు లాలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతున్నాయి. బిసి గురుకులాలు మాత్రం 7.30కే ప్రారంభం అవుతున్నాయి. బిసి గురుకులాల సమయాన్ని కూడా 9 గంటలకు మార్చాలని చాలా కాలంగా ఉపాధ్యాయులు, సంఘాలు డిమాండ్ చేస్తు న్నాయి. అయితే అన్ని గురుకులాల ప్రారంభ సమయాన్ని ఉదయం 8 గంటలకు మారుస్తున్నట్లుగా ప్రభుత్వం నుంచి అకస్మాత్తుగా జిఓ విడుదల కావడంతో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురుకుల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. విధ్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసే జిఓను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులును తీర్చిదిద్దాలి

### -బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్,జులై 4,ప్రభాతవార్త:** కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దాలని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్‌లో చదివే పదోతగరతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించి డిజిటల్ క్లాసులు బోధించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. గ్రూప్ 1స్థాయి అధికారిని డిఈవోగా నియమించి ప్రతివారం విద్యార్థులతో కలిసి భోజనం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే విద్యార్థులకు ఐడెంటీకార్డు, సూట్లు, బూట్లను అందజేయాలన్నారు. అంతేకాకుండా కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి 10నవోదయ, 10 కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేయాలన్నారు. పక్కదేశాలు మన జ్ఞాన సంపదను దోచుకుంటే ..మనదేశంలో మాత్రం అవకాశాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆర్.కృష్ణయ్య నాయత్వంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని రామకృష్ణ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

**టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కాశీనాథ్‌జాదవ్**

**నారాయణఖేడ్, జూలై 4 ప్రభాతవార్త: :** ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీసభ్యులు కాశీనాథ్‌జాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన నారాయణ ఖేడ్‌లో యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఎస్‌జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బదిలీ కాబడిన సీనియర్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి జూనియర్ ఉపాధ్యయుల స్థానంలో మరో ఉపాధ్యాయులు వచ్చేవరకు రిలీవ్ చేయకపోవడంవల్ల తదుపరి స్టేషన్(పాఠశాల)లో సర్వీస్ నష్టపోతారని, అందుకు బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్‌చేసి డీఎస్సీ ద్వారా నియామకాలు జరిగేవరకు అవసరమైన స్థానాలలో తాత్కాలికంగా విద్యా వలంటీర్లను నియమించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.ఏశప్ప, నరేష్, అనురాధ, నర్సయ్య, నారాయణఖేడ్ డివిజన్ ప్రాంత నాయకులు హరిసింగ్, రాజు, జ్యోతిలింగం, రాములు, అంజయ్య, శ్రీరామ్‌నాయక్, రాములు, అప్పారావు, సర్దార్, వాసునాయక్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టి మండల స్పెషల్ ఆఫీసర్‌గా నూతన్‌కుమార్

**కంగ్టి, జూలై 4 ప్రభాతవార్త:** ఇటీవల ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ఆయ శాఖల వారికి స్పెషల్ ఆఫీసర్లుగా నియమించింది. కంగ్టి మండలానికి మండల స్పెషల్ ఆఫీసర్‌గా కె.నూతన్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. గురువారం కంగ్టిలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్పెషల్ ఆఫీసర్ కె.నూతన్‌కుమార్‌కు ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీవో వినోద్‌కుమార్, ఏపీఓ నర్సింలు తదితరులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానిచారు. ఒచి స్వాగతం పలికారు.

## గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**మండల ప్రత్యేకాధికారి గీత**

**జోగిపేట, జూలై 4,ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా కొనసాగేలా చూస్తానని అందోలు మండల ప్రత్యేకాధికారిగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.గీత అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఆమె గురువాం అందోలు మండల ప్రత్యేకాధిరిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలలో ప్రభుత్వం ద్వారా జరగాల్సిన పనులన్నీ సక్రమంగా జరిగేలా చూస్తామని, ఉపాధిహామీ పథకం, తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకదృష్టి పెడతామన్నారు. ఈ సందర్భంగా ఆమె వెంబడి ఎంపిడివో రాజేశ్, సూపరింటెండెంట్ పట్లోల్ల అశోక్ ఉన్నారు.

## అందోలు చెరువులో వ్యర్థాలు తొలగింపు

**జోగిపేట, జూలై 4, ప్రభాతవార్త:** అందోలు చెరువులో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్లాస్టిక్, ఇతర వ్యర్థపదార్థాలను తొలగించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుకొని క్లీన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాత్‌జైస్వాల్, రుద్రారం మాణయ్య, ఎర్రారం సతీష్, మహేందర్, సుమన్, ఆంజనేయులు, హరీష్‌లు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా రవీంద్‌రెడ్డి

**న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా రవీందర్‌రెడ్డి(సంగారెడ్డి కార్మిక విభాగం డిప్యూటీ కమీషనర్)పి నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జడ్పీటిసి, ఎంపిపి అధ్యక్షుల పదవులు జులై 3తో ముగియడంతో మండలానికి ప్రత్యేక అధికారులను నియమించారు.

## రోడ్డు పక్కన సేఫ్టీస్ ఏర్పాటు చేయాలి

**సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ చిరంజీవి**

**నారాయణఖేడ్ టౌన్/సిర్గాపూర్, జూలై 4, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణం నుంచి సిర్గాపూర్‌కు నిర్మిస్తున్న రోడ్డు పక్కల సేఫ్టీస్ ఏర్పాటు చేయాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్ చిరంజీవి డిమాండ్ చేశారు. బుధవారం ఆనంద్ చిరంజీవి మాట్లాడుతూ నారాయణఖేడ్ నుంచి సిర్గాపూర్ వరకు డబుల్‌రోడ్డు నిర్మిస్తున్నా రోడ్డుపై గుంతలు పడటంతో రాత్రిళ్లు ప్రయాణం సంకటంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు చేపడుతున్నారని, ఉన్నతాధికారులు స్పందించి సేఫ్టీని ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, సంజు తదితరులు పాల్గొన్నారు.

## హద్నూర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

**న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త:** మండలపరిధిలోని హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు గురువారం హద్నూర్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులతో అనవసరంగా ఫోన్‌లో మట్లాడటం చేయకూడదని, అవసరం లేని లింక్‌లను ఓపెన్ చేయరాదని సూచించారు.

## మండలంలో విద్యా సంస్థల బంద్ సక్సెస్

**పాపన్నపేట, జూలై 4, ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పాపన్నపేటలో విద్యాసంస్థల బంద్ సక్సెస్ అయిందని ఎస్ఎఫ్ఐ నాయకులు నేరేందర్, కృష్ణలు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎన్డీయే విద్యా శాఖ మంత్రి పూర్తిగా విఫలం చెందారని నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు పేపర్ లీకేజికు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజన్సీని రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. పేపర్ లీకేజికి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## మా భూములు మాకు వదిలిపెట్టండి

**ఝరాసంగం, జూలై 4, ప్రభాతవార్త:** జీవనాధారమైన భూములను నిమ్జ్‌కు తీసుకుని తమను రోడ్డు పాలు చేయవద్దని మండలంలోని ఎల్గోయి గ్రామ రైతులు తహసీల్దార్ సంజీవరావుకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామ శివారులో 3200 ఎకరాల సాగుభూమి ఉందని, పంటలను సాగుచేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం నిమ్జ్ ఏర్పాటుకు తొలి విడతలో 1910 ఎకరాలను సేకరించారని, రెండవ విడుతలో మరో 472 ఎకరా లను సేకరించేందుకు నోటీసులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని వారు అన్నారు. రెండవ విడతలో తాము నిమ్జ్‌కు భూమిని అప్పగించమన్నారు.

## మహిళా అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి

**మిస్ ఇండియా మానసవారణాసి**

మహిళా అభ్యున్నతితోనే సమాజం అభివృద్ధి చెందుతుం దని మిస్ ఇండియా మానస వారణాసి తెలిపారు. బిలి ం గ్ బ్లాక్ గ్రూప్ ఆధ్వర్యంలో జయహో వనిత పేరుతో బిబిజి టాలెంట్ ఫ్యాక్టరీ అవార్డుల ప్రధా నోత్సవం నార్సింగిలోని ఓం కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విశిష్ట వక్త బాలలత మాట్లాడుతూ బిబిజి బంగారు తల్లి ప్రోగ్రామ్ అద్బు తమైనదన్నారు. అంగవైకల్యంతో బాధప డుతుంటే మా నాన్న చెప్పిన మాటలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.

## అనారోగ్యంతో నర్సింలు ఆత్మహత్య

**న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త:** అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోలీసు ఠాణా పరిధిలోని రేజింతల్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాముునాయుడు కథనం ప్రకారం... రేజింతల్ గ్రామానికి చెందిన బేగరి నర్సింలుకు మద్యం తాగే అలవాటు ఉంది. కొంత కాలంగా నర్సింలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్యమో, ఆర్థికి ఇబ్బందులో తెలియదు కాని గురువారం ఉదయం బహిర్భూకని వెళ్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 161లో చింత చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

### మొట్టమొదటి స్పేస్ యాక్సిలరేటర్ స్టార్టప్‌లకు మద్దతు

కేంద్రీకృత స్పేస్ యాక్సిలరేటర్‌ను ప్రత్యేకంగా భారత దేశంలో ఉంచాలని ఎంచుకున్నామని తెలిపారు. ఏడబ్ల్యు.ఎస్ ఏరోస్పేస్ మరియు శాటిలైట్ బిజినెస్ డైరెక్టర్ క్రోసియర్ రికార్డు స్థాయిలో కొత్త భారతీయ అంతరిక్ష స్టార్టప్‌లు ఏర్పాటు అవుతున్నాయని వెల్లడించారు. ఇస్రో మరియు ఇన్‌స్పేస్‌తో భారత ప్రభుత్వ నుంచి బలమైన మద్దతు ఉందని పేర్కొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

**కోట్‌పల్లి ,జూలై 04,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన దిశ రిపోర్టర్ నర్సిములు గత రెండు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు తాండూర్‌లోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందున్నాడు. డాక్టర్ సంపత్‌కుమార్ జర్నలిస్టుకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఎలాంటి పీజు వసులు చేయకుండా గత ఐదు రోజుల నుంచి చికిత్స అందిస్తున్నారని విషయం తెలుసుకున్న జిల్లా బిజెపి కోఆర్టినేటర్ వడ్ల నందు మందుల ఖర్చుల కోసం తనవంతుగా రూ, 5 వేలు పోన్‌పే ద్వారా ఇవ్వడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.



దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



దొడ్డి కొమరయ్య వర్ధంతిలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు



మేడ్చల్ పట్టణంలోని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

# దొడ్డి కొమరయ్య సేవలు చిరస్మరణీయం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, జులై 4 ప్రభాతవార్త :** దొడ్డి కొమరయ్య భూమి, భుక్తి, విముక్తికోసం చేసిన పోరాట సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 78వ వర్థంతి సందర్భంగా కురమ సంఘం అధ్యక్షులు కసిరె వెంకటేష్ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దొడ్డి కొమరయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందు నడచి ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కురమ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ..**

**కొడంగల్,జూలై 4ప్రభాతవార్త** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని సామాజిక ప్రజా సంఘాల అధ్వర్యంలో నిర్వహించారు. గురువారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమ రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,రైతు కూలీ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూర్ చంద్రయ్య,ఆర్‌టీఐ జిల్లా కన్వీనర్ డి.వెంకటయ్య, తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్‌బాబు తదితరులు మాట్లాడుతు భూమికోసం,భుక్తికోసం, దొరల తో పొరాటం చేసి అమరుడైన కామ్రేడ్ దడ్డి కొమరయ్య ఆశయ సాధనకకుల అందరూ ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిబిఎస్‌యూ నారాయణపేట్ జిల్లా అధ్యక్షులు చిన్ని కృష్ణ,ఎస్‌హెచ్‌పీఎల్ జిల్లా అధ్యక్షులు సూర్యానాయక్, మైలారం శ్రీనివాస్,కిష్టయ్య, పకరప్ప,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త :** భూమి కోసం భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుడు దొడ్డి కొమురయ్య అని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు నర్సింలు అన్నారు. గురువారం ఆయన 78వ వర్ధంతి సందర్భంగా షాబాద్‌లో ఆయన చిత్రపటానికి కురుమ సంఘం నేతలు, ప్రజాప్రతినిధులు పూలమాలలు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.... మనిషిగా మహాశక్తిగా నడిపించిన ఖ్యాతి దొడ్డి కొమురయ్యదే అన్నారు. తెలంగాణ రైతాంగ, సాయుధ పోరాటంలో దుర్మార్గాలను, దుర్మాగతలను అన్యాయాలను,అణచివేతలను సహించక పసునూరి రామచంద్రారెడ్డిపై ఎదురు తిరిగి నెలకొరిగిన తొలి తెలంగాణ యోధుడన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పాండు, మాజీ మండల అధ్యక్షుడు మద్దూర్ మల్లేష్ ఉపాధ్యక్షులు క్యామ నారాయణ, బండ కృష్ణ, మహేందర్, యాదయ్య, మీసాల వెంకటయ్య, సిద్దాపురం శివకుమార్, గవ్వల రాజు, నరేందర్ ఉన్నారు.

### దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

**మేడ్చల్, జులై 4. ప్రభాతవార్త :** దొడ్డి కొమురయ్య వర్ధంతిని మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు మహేష్, స్వామి యాదవ్, శివ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింహరెడ్డి, సత్యనారాయణ, శంకర్, బీరప్ప, సత్తయ్య, మధు, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రప టానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ హేమంత్‌రెడ్డి, నాయకులు మహేందర్, సత్యనారాయణ, సురేందర్, బాలమల్లేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బిక్షపతి

**జహీరాబాద్, జూలై 4, ప్రభాతవార్త:** మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా వ్యవసాయ సహాయ సంచాలకులు భిక్షపతి గురువరం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ పాలక వర్గం పదవి కాలం గురువారంతో ముగిసిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన భిక్షపతికి ఎంపిఓ మహేశ్వర్‌రావు తన సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఓ ప్రవీణ్, ఏఈఓ ప్రదీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### అవకాశం ఇచ్చిన మండల ప్రజలకు కృతజ్ఞతలు : జడ్‌పిటిసి

**న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త:** జడ్పీటిసిగా అవకాశం కల్పించిన మండల ప్రజలకు, గ్రామాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు జడ్పీటిసి బోడ స్వప్న భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పదవీ కాలాన్ని అభివృద్ధి పనుల నిర్వహణలో పూర్తిస్థాయిలో సఫలీకృతులయ్యానని, అందుకు సహకరించిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు స్వప్న భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రశేఖర్‌కు నివాళులర్పించిన మంత్రి

**పుల్కల్, జూలై 4, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దారెడ్డి పేట గ్రామానికి చెందిన ఎర్ర చంద్రశేఖర్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా గురువారం నివాళులర్పించారు. ఎర్ర చంద్రశేఖర్ విద్యుత్‌షాక్‌తో తిరిగి రాని లోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజ నర్సింహా గ్రామానికిచేరుకుని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి హామీ చేశారు.

## జడ్‌పిటిసిని సన్మానించిన మంత్రి

**సిర్గాపూర్, జూలై 4, ప్రభాతవార్త:** జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డిని గురువారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంత్రి సి దామోదర్ రాజనర్సింహ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజులారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేశ్‌కుమార్ శెట్కార్, రాఘునందన్‌రావులు ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావ పంపిణీ

సిర్గాపూర్, జులై 4, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు రాగి జావ పాకెట్లు పంపిణి చేసినట్లు మండల వనరుల కేంద్రం సిఆర్‌పిలు శివకుమార్ స్వామి,శోభలు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎమ్మార్సికార్యాలయ వద్ద ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాగిజావ పాకెట్లు పంపిణి చేశామన్నారు. సత్య సాయి, అన్నపూర్ణ చైల్డ్ గో టూ స్కూల్ హంగ్రీ ఎవర్ సంస్థ ద్వార విద్యార్థులకు అందించేందుకు అందిస్తున్న సిఆర్‌పిలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### జడ్‌పిటిసిని సన్మానించిన ఎంపి శెట్కార్



జడ్పీటిసి, ఎంపిపిని సన్మానిస్తున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

**ఝరాసంగం, జూలై 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ముఖ్య అతిథిగా హాజరై జడ్పీటిసి సభ్యులు వెన్నల నరేష్, ఎంపిపి అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, తహసీల్దార్ సంజీవరావు, ఎంపిడిఓ సుధాకవర్, ఏపిఓ రాజ్ కుమార్, ఆయా పంచాయితీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

**ఎంపిపి, ఎంపిటిసిలను సన్మానించిన సిడిసి మాజీ చైర్మన్**

ఎంపిపి అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులను మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## హన్మంతాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**నర్సాపూర్ జూలై 4. ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు హన్మంతాపూర్‌లో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈఉచిత వైదశిబిరానికి నర్సాపూర్‌మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి ఈ వైద్యశిబిరాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు ఈ వైద్య శిబిరంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి అవసరమయ్యే మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయడం అబినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు డాక్టర్ స్వప్న, ఏఎన్ఎం నిర్మల, లక్ష్మి, ఆశ కార్యకర్త మాధవి, వార్డు అధికారులు రాజు, రాములు, సురేశ్, వార్డు ప్రజలు, గ్రామస్తులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవుషాపూర్‌లో యువతీ అదృశ్యం

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** పనికి వెళ్లిన ఓయువతీ అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఇత్వారీ (42) ఐదు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌కు వచ్చి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇత్వారీ కూతురు ముకేశ్వరీ (19) ఈనెల ఉదయం 10 గంటలకు కూలీ పనికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తండ్రి ఇత్వారీ తన కూతురు కోసం అంతటా వెతికినా ఆచూకి లభించకపోగా ఆమె పోన్ కూడా స్విచ్ ఆఫ్ అయ్యింది. ముకేశ్వరీ ఆకుపచ్చ రంగు డ్రెస్ వేసుకుందని 5 అడుగుల ఎత్తు ఉంటుందని తన కూతరు ఆచూకి కోసం వెతకాలని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సైదులు తెలిపారు.

## బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినులు

**రామచంద్రాపురం, జూలై 4, ప్రభాతవార్త:** వెలిమల తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఏ మానస, ఎం తేజస్వినిలు ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బిటెక్‌లో ప్రవేశానికి ఎంపికయ్యారు. ఇరువురు విద్యార్థినులు రామచంద్రాపురం మండలంలో టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కుటుంబాల సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

**న్యాల్‌కల్ మండలం నుంచి...**

**న్యాల్‌కల్, జూలై 4, ప్రభాతవార్త:** బాసర ట్రిబుల్ ఐటికి న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని మెటల్‌కుంట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపిక అయ్యారని మండల విద్యాశాఖ అధికారి మారుతి రాథోడ్ తెలిపారు. న్యాల్‌కల్ పాఠశాలకు చెందిన సద్దాం, మెటల్ కుంట పాఠశాలకు చెందిన కె సశ్మితలు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి ట్రిబుల్ ఐటికి ఎంపికయ్యారన్నారు. ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

**వివేకానంద విద్యాలయం విద్యార్థిని...**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 4, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలోని వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి చదివిన దీక్ష సంస్కార్ అనే విద్యార్థిని బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైంది. ఈ సందర్భంగా వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ.రామ్‌కుమార్ విద్యార్థిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని, ట్రిబుల్ ఐటికి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, రవికాంత్, శేఖర్, భరత్ పాల్గొన్నారు.

**సిర్గాపూర్ విద్యార్థులు**

**సిర్గాపూర్, జూలై 4, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన ఇరువురు విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గౌడగామ గ్రామానికి చెందిన మద్వతి అశ్విని, సిర్గాపూర్‌కు చెందిన సాయిరాంలు ఎంపికయ్యారన్నారు. ట్రిబుల్ ఐటికి ఎంపికైన ఇరువురు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కుటుంబాల సభ్యులు, ఆయా గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

### కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి

**రామాయంపేట, జూలై 4, ప్రభాతవార్త :** పట్టణంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మొదటి సంవత్సరంలో విద్యార్థుల చేరిన వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి ఆయనకు వివరించారు. కళాశాలలో మెరుగైన ఫలితాలు రావడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని ఆయన సూచించారు. కళాశాలలో ఆశించిన స్థాయిలో అడ్మిషన్లు రావడం పట్ల ఆయన ప్రిన్సిపాల్‌ను అభినందించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠ్యపుస్తకాలు అందజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఉన్న వాళ్ల సమస్యలను ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### హిందువులపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అభ్యంతరకరం

**-బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్**

**పెద్దశంకరంపేట, జూలై 4 ప్రభాతవార్త:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ హిందువులపై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న రాహుల్ గాంధీ హుందాగా ప్రవర్తించాలని, కానీ హిందువులపై ఇష్టారీతిలో ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రకటనలు మానుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, శ్రావణ్‌కుమార్, అశోక్, మంగలి కృష్ణ, శ్రీహరి పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : అశోక్‌గౌడ్

**నర్సాపూర్ జూలై 4. ప్రభాతవార్త :** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం 1 వ వార్డు జగన్నాథరావుకాలనీని ఆయన సందర్శించారు. ఈకాలనీలో నిర్మించిన సిసి రోడ్లను, పరిశుభ్రతను పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఆయన కాలనీ ప్రజలకు ఏయె సమస్యలున్నాయో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కాలనీలో నెలకొన్న సమస్యలను అన్ని పూర్తి చేస్తానని మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం అయినందున ఆ యా వార్డులోని, కాలనీలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎప్పుడికప్పుడు చెత్తా చెదారాలు లేకుండా పరిశుభ్రం చేసుకోవాలని అన్నారు.ఈ కాలనీలో ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేవిదంగా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు వార్డు కార్యకర్తలు అహ్మద్‌బాయ్, షాహిద్, పాషా, కృష్ణ, అంజద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ప్రోత్సాహకం

**-కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి**

**బొంరాస్‌పేట్,జులై4,ప్రభాతవార్త :** కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ప్రభుత్వం ప్రోత్సహకం ను అందిస్తున్నట్లు కొడం గల్ నియోజకవర్గ ఇంచార్జీ తిరుప తిరెడ్డి తెలిపారు. బొంరాస్‌పేట్ మండ లం వడిచర్ల గ్రామానికి చెందిన కిష్టప్ప దంపతులు కులాంతర వివాహం చేసుకున్నం దుకుగాను వారికి 2లక్షల 50వేల రూపాయల ప్రోత్సహక బహుమని అయన అందించారు. ఎఎస్‌డబ్లుఓ వీరనందం, హనుమాన్‌రెడ్డి పాల్గొన్నారు.





కోహీర్ జడ్పీటిసిన సన్మానిస్తున్న మంత్రి, ఎంపిలు

## జడ్‌పిటిసిని సన్మానించిన మంత్రి

**మనూర్, జూలై 4, ప్రభాతవార్త:** జడ్పీటిసి సభ్యురాలు పుష్పబాయి మోహన్‌రావును గురువారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్, మెదక్ ఎంంపి సురేశ్‌కుమార్ శెట్కార్, రఘునందన్‌రావు, నారాయణఖేడ్, జహీరాబాద్ ఎమ్మెల్యేలు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, కొనింటి మాణిక్‌రావు, జడ్పీ చైర్మన్, కలెక్టర్ క్రాంతి వల్లూరు తదితరులు ఘనంగా సన్మానించారు.

**హత్నూర జడ్పీటిసి అంజనేయులును...**

**హత్నూర, జూలై 4, ప్రభాతవార్త:** హత్నూర మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారుల(ఏఇఓ) కొరతను తీర్చాలని జడ్పీటిసి పి.అంజనేయులు రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహను కోరారు.గురువారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొన్న జడ్పీటిసి వ్యవసాయశాఖ సమీక్షపై జరిగిన చర్చలో పాల్గొంటూ మాట్లాడుతూ వ్యవసాయం 34వేల ఎకరాల విస్తీర్ణం ఉన్న హత్నూర మండలంలో ముగ్గురు ఎఇఓలు మాత్రమే ఉన్నారని, గతంలో కావలసిన ప్రతిపాదనలు పంపించామని వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరంచాలని కోరారు. సభముగిసన అనంతరం జరిగిన జడ్పీటిసిల సన్మాన కార్యక్రమంలో జడ్పీటిసి అంజనేయులుకు రాష్ట్రమంత్రి దామోదర్ రాజనరసింహ, ఎంపిలు రఘునందర్‌రావు, సురేష్ షేట్కార్‌లు శాలువాలు కప్పి,మెమొంటోలు అందజేసి సన్మానించారు.



రోడ్డు పనులకు శంకుస్దాపన పూజలు చేస్తున్న తిరుపతిరెడ్డి

## కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-బీటీ,అంతర్గత రోడ్ల నిర్మాణాలకు నిధులు భారీగా మంజూరీ**

**-పేదల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ దోహదం**

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**

**కొడంగల్,జూలై 4ప్రభాతవార్త**

అన్నిరంగాల్లో కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తు రాష్ట్రంలోనే కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.గురువారం కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్,కొడంగల్,దౌల్తాబాద్ మండలాల పరిధిలో బీటీ రోడ్లు,బ్రిడ్జీల నిర్మాణాలకు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యుసుఫ్,నందారం ప్రశాంత్‌లతో కలిసి శంకుస్దాపనలు చేశారు.బొంరాస్‌పేట్ మండలంలోని జానకంపల్లి బ్రిడ్జీతో పాటు రోడ్డు,కొడంగల్ మండలంలోని లక్ష్మీపల్లి బ్రిడ్జీ,రోడ్డు పనులకు శంకుసప్దాపన చేశారు.అలాగే రుద్రారంలో బ్రిడ్జీ రోడ్డు పనులకు శంకుస్దాపన చేశారు.అలాగే దౌల్తాబాద్ మండలంలోని నందారంలో బ్రిడ్జీ రోడ్డు పనులకు శంకుస్దాపన చేశారు.అనంతరం పట్టణంలోని నివాసంలో నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్, దుద్యాల, కోస్గీ,మద్దూర్,కొత్తపల్లి,గుండుమాల్ మండలాల పరిధిలోని 205 మందికి రూ.1కోటి39లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో తిరుపతిరెడ్డి మాట్లాడుతు అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అంగడిరైచూర్ గేటు నుంచి రుద్రారం గేటు వరకు డబుల్ రోడ్డుతో రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జీ నిర్మాణ పనులు చేపట్టడంతో ఆయా గ్రామాలకు రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కొడంగల్ నియోజకవర్గ అభివృద్దికి కోట్లాది రూపాయలు మంజూరీ చేయడం జరిగిందన్నారు.ఓ పక్క గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్దిగాను నిధులు మంజూరీ చేయడం జరుగుతుందన్నారు. మరోపక్క విద్య,వైద్యపరంగా అనేక కళాశాలలను మంజూరీ చేయడం జరిగిందన్నారు.మెడికల్, ఇంజనీరింగ్,వెటర్నరీ,నర్సింగ్ కళాశాలలతో పాటు కోస్గీలో మహిళా డిగ్రీ కళాశాల,మద్దూర్‌లో డిగ్రీ కళాశాలతో పాటు బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరీ కావడం జరిగిందన్నారు.అంతేగాక ఎలాంటి సాగునీటి వసతి లేని కొడంగల్‌కు నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా త్వరలోనే సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యత కల్పిస్తున్నదని,అందులో భాగంగా అనారోగ్యాలతో బాధపడుతున్న పేదవారికి కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి.సాయిలు, అనంద్‌రెడ్డి,గోడల రాం రెడ్డి, వెంకట్‌రెడ్డి,కొడంగల్ నయ్యూంలతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.